# కందిలి

www.kandilinews.com

న్యూస్.. దారిచూపే దీప శిఖ

బుధవారం | 15.07.2026 సంపుటి: 01 | సంచిక: 304 | వెల: రూ. 4 /- TGTEL/25/A 1800




మీ ప్రాంతంలోని సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదా? అధికారుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా ప్రయోజనం కనిపించడం లేదా? ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారా?.. ఇలాంటి సమస్యలు ఏవైనా సరే.. 'కందిలి' దృష్టికి తీసుకురండి.

**70365 45130**

నంబరుకు వాట్సాప్ చేసి వివరాలు అందించండి. అధికారుల దృష్టికి తీసుకెళ్లేలా కథనాలు అందించి, సమస్యల పరిష్కారానికి మా బాధ్యతగా కృషి చేస్తాం.

ఇట్లు.. టీం కందిలి



# సంగారెడ్డి కుంగ్ ఫూ గ్రాండ్ మాస్టర్ పోచయ్యను అభినందించిన జగ్గారెడ్డి!

- ఇటీవల గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో చోటు దక్కించుకున్న పోచయ్య బృందం
- గచ్చిబౌలి స్టేడియం వేదికగా ఒకేసారి 1,212 మంది కలిసి అరుదైన ఫీట్
- కేవలం అరగంటలోనే 72 కటాస్ ప్రదర్శన
- గతంలో గంటలో 32 కటాస్ రికార్డు బ్రేక్
- ఈ బృందంలో గ్రాండ్ మాస్టర్ పోచయ్యతో పాటు అతడి శిష్యులు 42 మంది భాగస్వామ్యం
- వరల్డ్ రికార్డు సర్టిఫికెట్ అందుకొని జగ్గారెడ్డిని కలిసేందుకు వచ్చిన పోచయ్య
- అతడిని అభినందించి శాలువాతో సత్కరించిన జగ్గారెడ్డి
- ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర యువజన సంఘాల అధ్యక్షుడు కూనవేణుగోపాల్ కాంగ్రెస్ పార్టీ సంగారెడ్డి టౌన్ ప్రెసిడెంట్ కిరణ్ గౌడ్

4 లో



# విపత్కర వేళల్లో... సేవకు సై!

- స్వచ్ఛందంగా ముందుకు వస్తున్న సంగారెడ్డి పట్టణంలోని విద్యార్థులు
- విపత్తుల సమయంలో వారి సేవలను సద్వినియోగం చేసుకునేలా ఎస్డీఆర్ఎఫ్ ప్రణాళిక
- అగ్నిప్రమాదాలు, వరదలు, ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ఎలా ఎదుర్కోవాలనే అంశమై వారికి ప్రాథమిక శిక్షణ
- సంగారెడ్డి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిలకు శిక్షణ అందించిన అగ్నిమాపక శాఖ
- భవిష్యత్తులో అవసరమైన సమయాల్లో వీరి సేవలను వాడుకునేలా కార్యాచరణ

3 లో

# అడ్డదిడ్డంగా రోడ్లపై నిలిపితే.. దుకాణాదారులకూ జరిమానా!

- సంగారెడ్డిలో వాహనదారులకు ఇబ్బంది కలగకుండారంగంలోకి దిగిన పోలీసులు
- ఎస్పీ పరితోష్ పంకజ్ ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్
- ఐబీ నుంచి పోతిరెడ్డిపల్లి చౌరస్తా వరకు నడుచుకుంటూ తిరిగిన డీఎస్పీ సత్తయ్యగౌడ్
- రోడ్లపై వాహనాలు పార్కింగ్ చేసినా, తోపుడు బండ్లు, పాన్ డబ్బాలు ఏర్పాటు చేసినా చూస్తూ ఊరుకోమని హెచ్చరిక
- దుకాణసముదాయాలు, హాస్పిటల్స్ వద్ద రోడ్లపై వెహికల్స్ ఆపకుండా చూడాల్సిన బాధ్యత యాజమాన్యాలదే
- అవగాహన కల్పిస్తున్నామని, పరిస్థితిలో మార్పు రాకుంటే జరిమానాలు తప్పవని స్పష్టీకరణ
- డీఎస్పీతో పాటు పాల్గొన్న సీఐలు రాము నాయుడు, రామకృష్ణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి



2 లో








# అడ్డదిడ్డంగా రోడ్లపై నిలిపితే..

# దుకాణాదారులకూ జరిమానా!

- సంగారెడ్డిలో వాహనదారులకు ఇబ్బంది కలగకుండారంగంలోకి దిగిన పోలీసులు
- ఎస్పీ పరితోష్ పంకజ్ ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్
- ఐబీ నుంచి పోతిరెడ్డిపల్లి చౌరస్తా వరకు నడుచుకుంటూ తిరిగిన డీఎస్పీ సత్తయ్యగౌడ్
- రోడ్లపై వాహనాలు పార్కింగ్ చేసినా, తోపుడు బండ్లు, పాన్ డబ్బాలు ఏర్పాటు చేసినా చూస్తూ ఊరుకోమని హెచ్చరిక
- దుకాణసముదాయాలు, హాస్పిటల్స్ వద్ద రోడ్లపై వెహికల్స్ ఆపకుండా చూడాల్సిన బాధ్యత యాజమాన్యాలదే
- అవగాహన కల్పిస్తున్నామని, పరిస్థితిలో మార్పు రాకుంటే జరిమానాలు తప్పవని స్పష్టీకరణ
- డీఎస్పీతో పాటు పాల్గొన్న సీఐలు రాము నాయుడు, రామకృష్ణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి



**కందిలి, సంగారెడ్డి**

సంగారెడ్డి మెయిన్ రోడ్డులో చాలా మంది తమ వాహనాలను దుకాణాలు, వ్యాపార సముదాయాలు, ఆస్పత్రుల వద్ద రోడ్డుపైనే పార్కింగ్ చేస్తున్నారు. దీనివల్ల తరచూ ట్రాఫిక్ జామ్ అవుతోంది. రోడ్డుమీద వెళ్లే ఇతరులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కొందరు రాంగ్ రూట్లోనూ వస్తూ ప్రమాదాలకు కారణమవుతున్నారు. మరికొందరు ఫుట్ పాత్ దాటి ఏకంగా రోడ్డును కూడా ఆక్రమించేస్తున్నారు. తోపుడు బండ్లు, పాన్ డబ్బాలు, టిఫిన్ బండ్లు పెడుతున్నారు. దీంతో విశాలంగా ఉండాలిన రోడ్డు ఇరుకుగా మారుతోంది. ఈ అంశమై సంగారెడ్డి ఎస్పీ పరితోష్ పంకజ్ ప్రత్యేక దృష్టిసారించారు. ఆయన ఆదేశాల మేరకు డీఎస్పీ సత్తయ్య గౌడ్ ఆధ్వర్యంలో సీఐలు రాము నాయుడు, రామక్రిష్ణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తమ సిబ్బందితో కలిసి స్పెషల్ డ్రైవ్ చేపట్టారు.

**అవగాహన కల్పించి..**

**అయినా వినకుంటే!**

తొలిదశలో భాగంగా సంగారెడ్డి ఐబీ నుంచి పోతిరెడ్డిపల్లి చౌరస్తా వరకు అధికారులు నడచుకుంటూ తిరిగారు. ప్రతి దుకాణం, వ్యాపార సముదాయం వద్దకు వెళ్లారు. అక్కడకు వచ్చే వాహనదారులు రోడ్లపై అడ్డదిడ్డంగా పార్కింగ్ చేయకుండా చూడాల్సిన బాధ్యత వారిదేనని స్పష్టం చేశారు. ఫుట్ పాత్ దాటి రోడ్డుపైకి వచ్చిన కొన్ని ఆక్రమణలను తొలగించారు. "ఇప్పుడు మర్యాదగా చెప్పి చూస్తున్నాం. అయినా వినకుంటే భారీగా జరిమానాలు వేస్తాం. ట్రాఫిక్ కు ఇబ్బంది కలిగించేలా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకో"మని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు.

**పబ్లిక్ టాయిలెట్...**

**ఇలా అయిపోయిందేంటని ఆశ్చర్యం!**

సంగారెడ్డి పట్టణంలో ప్రజలకు ఉపయోగంగా ఉండాలని చాలా చోట్ల టాయిలెట్స్ అందుబాటులో తెచ్చారు. ముందు భాగంగా దుకాణం నిర్వహించేలా వీటిని తీర్చిదిద్దారు. రూ.లక్షలు వెచ్చించి అందుబాటులోకి తెచ్చారు. కానీ కరెంటు ఆఫీసు సమీపంలో ఉన్న టాయిలెట్ నిర్వహణకు గాలికొదిలేసి, కేవలం తన దుకాణం మాత్రమే నడుపుతున్న నిర్వాహకుడిపై మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి సీరియస్ అయ్యారు. తక్షణమే దానిని ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు.








# విపత్కర వేళల్లో... సేవకు సై!

- స్వచ్ఛందంగా ముందుకు వస్తున్న సంగారెడ్డి పట్టణంలోని విద్యార్థులు
- విపత్తుల సమయంలో వారి సేవలను సద్వినియోగం చేసుకునేలా ఎస్డీఆర్ఎఫ్ ప్రణాళిక
- అగ్నిప్రమాదాలు, వరదలు, ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ఎలా ఎదుర్కొవాలనే అంశమై వారికి ప్రాథమిక శిక్షణ
- సంగారెడ్డి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిలకు శిక్షణ అందించిన అగ్నిమాపక శాఖ
- భవిష్యత్తులో అవసరమైన సమయాల్లో వీరి సేవలను వాడుకునేలా కార్యాచరణ

కందిలి, సంగారెడ్డి

ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు తమ వంతుగా ప్రజలకు సాయం చేసేందుకు చాలా మంది విద్యార్థులు ముందుకొస్తున్నారు. సంగారెడ్డి పట్టణంలోని వివిధ కళాశాలల్లో ఇలాంటి వారిని గుర్తించి ఎస్డీఆర్ఎఫ్ బృంద సభ్యులు వారికి శిక్షణ అందిస్తున్నారు. ప్రకృతి వైపరీత్యాల సమయంతో పాటు అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు, రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకున్నప్పుడు తక్షణం ఎలా స్పందించాలి? ఆ సమయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే విషయమై వారికి తర్ఫీదునందిస్తున్నారు. అత్యవసర సమయాల్లో ప్రభుత్వ సిబ్బందితో పాటు ఇలా శిక్షణ తీసుకున్న వలంటీర్ల సేవలను వాడుకునేలా కార్యాచరణ రూపొందించారు.


**ఉత్సాహంగా పాల్గొన్న...**
**ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిలు!**

సంగారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో చదువుతున్న 120 మంది విద్యార్థినిలు వలంటీర్లుగా సేవలందించేందుకు ముందుకు వచ్చారు. వీరికి అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో మంగళవారం శిక్షణ అందించారు. స్థానిక మహబూబ్ సాగర్ వద్దకు వారిని తీసుకొచ్చారు. వరదలు వచ్చినప్పుడు బోట్లలో వెళ్లి, బాధితులను ఎలా రక్షించాలి? అలాంటి విపత్కర సమయంలో మనం ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? వరదలో ప్రయాణిస్తున్న వేళ ఎలాంటి అవరోధాలు ఎదురవుతాయి?.. ఇలా అన్ని విషయాలను వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ సిబ్బందితో పాటు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అరుణా బాయి, విద్యార్థినిలు పాల్గొన్నారు.















# సంగారెడ్డి కుంగ్ ఫూ గ్రాండ్ మాస్టర్ పోచయ్యను అభినందించిన జగ్గారెడ్డి!

- ఇటీవల గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో చోటు దక్కించుకున్న పోచయ్య బృందం
- గచ్చిబౌలి స్టేడియం వేదికగా ఒకేసారి 1,212 మంది కలిసి అరుదైన ఫీట్
- కేవలం అరగంటలోనే 72 కటాస్ ప్రదర్శన * గతంలో గంటలో 32 కటాస్ రికార్డు బ్రేక్
- ఈ బృందంలో గ్రాండ్ మాస్టర్ పోచయ్యతో పాటు అతడి శిష్యులు 42 మంది భాగస్వామ్యం
- వరల్డ్ రికార్డు సర్టిఫికెట్ అందుకొని జగ్గారెడ్డిని కలిసేందుకు వచ్చిన పోచయ్య
- అతడిని అభినందించి శాలువాతో సత్కరించిన జగ్గారెడ్డి
- ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర యువజన సంఘాల అధ్యక్షుడు కూనవేణుగోపాల్ కాంగ్రెస్ పార్టీ సంగారెడ్డి టౌన్ ప్రెసిడెంట్ కిరణ్ గౌడ్

కందిలి, సంగారెడ్డి


కుంగ్ ఫూ కరాటే కటాలో అద్భుతమైన ప్రదర్శన చూపినందుకు, కేవలం అరగంటలోనే 72 సార్లు కటా ప్రదర్శించినందుకు 1,212 బృందానికి గిన్నిస్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు దక్కింది. ఏప్రిల్ 26న గచ్చిబౌలి స్టేడియం వేదికగా ఈ ప్రదర్శన జరిగింది. మూడు రోజుల క్రితం అధికారికంగా రికార్డును ధృవీకరిస్తూ సర్టిఫికెట్లను లండన్ నుంచి పంపించారు. ఈ ప్రదర్శనలో సంగారెడ్డి జిల్లాకు చెందిన కుంగ్ ఫూ మాస్టర్ పోచయ్య తో పాటు అతని శిష్య బృంద సభ్యులు 42 మంది పాల్గొన్నారు. వీరిలో అత్యధికులు సంగారెడ్డి నియోజకవర్గానికి చెందిన వారే. కొందరు పటాన్ చెరు ప్రాంతానికి చెందిన వారూ ఉన్నారు.

**ఉమ్మడి జిల్లాలో..**
**తొలిసారిగా ఈ ఘనత!**

కుంగ్ ఫూ క్రీడకు సంబంధించి ఉమ్మడి మెదక్ జిల్లాలో తొలిసారిగా పోచయ్య బృందం ఈ అరుదైన ఘనతను సాధించింది.గతంలో ఉన్న ప్రపంచ రికార్డు వీరు బద్దలు కొట్టారు. గతంలో గంటలో 600 మంది కలిసి 30 సార్లు కటా ప్రదర్శించారు. ప్రస్తుతం వీరి బృందం కేవలం అరగంటలోనే 72 సార్లు కటా ప్రదర్శించి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సృష్టించారు. ఈ సందర్భంగా మంగళవారం సంగారెడ్డిలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డిని పోచయ్య కలిశారు. తాము నెలకొల్పిన రికార్డు గురించి ఆయనకు వివరించారు. ఈ విషయమై సంతోషం వ్యక్తం చేసిన జగ్గారెడ్డి, పోచయ్యను శాలువాతో సత్కరించి అభినందించారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని సూచించారు.

**ఆత్మరక్షణ విద్యలో...**
**రాటుదేల్చుతూ!**

నీరుడి పోచయ్య గత కొన్నేళ్లుగా ఈ ఆత్మరక్షణ విద్యలో యువకులను, చిన్నారులను రాటుదేల్చుతున్నారు. క్రమశిక్షణకు అత్యంత ప్రాధాన్యనిస్తూ కుంగ్ ఫూ నేర్పిస్తున్నారు. ఇప్పటికే ఆయన శిష్యులు చాలా మంది బ్లాక్ బెల్ట్ సాధించారు. వివిధ పోటీలకూ హాజరై, తమ సత్తా చాటుకున్నారు. ప్రస్తుతం వీరి బృందం ఏకంగా వరల్డ్ రికార్డు సాధించింది. ఈ సందర్భంగా నీరుడి పోచయ్య మాట్లాడుతూ.. "మేం చేసిన కృషికి చాలా గొప్ప గుర్తింపు లభించింది. ఉమ్మడి మెదక్ జిల్లాలో తొలిసారిగా ఈ వరల్డ్ రికార్డు మా పేరిట నమోదయింది. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తాం. రానున్న రోజుల్లో మరింత మందికి ఆత్మరక్షణ శిక్షణలో తర్ఫీదునిస్తా"నని ఆయన వివరించారు.








Printed by SAKETH PUBLICATIONS, Published by Surkanti Rajender Reddy on behalf of Surkanti Rajender Reddy. Printed at Sangareddy and Published at H.No. 5-8-134/8, Plot No.75, Chanakyapuri Colony, Near St.Anthony School, Sangareddy, Telangana- 502001, Editor: Surkanti Rajender Reddy, RNI. NO. TGTEL/25/A 1800. Ph.7036545130. Emai id: Kandilinews@gmail.com